
సినిమా సింగిడి
Cinma Singidi
బుధవారం
14-7-2026

singidinews@gmail.com



# కలెక్షన్లు రాకుంటే..

## భాగ్యశ్రీ బోర్సే కామెంట్స్

టాలీవుడ్ యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటించిన మిస్టర్ బచ్చన్, కాంత, కింగ్‌డమ్, ఆంధ్రకింగ్ తాలూకా వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయి. దీంతో సోషల్ మీడియాలో కొందరు ఆమెను ఐరన్ లెగ్ అంటూ దారుణంగా ట్రోల్ చేశారు. అయితే, ఇలాంటి కష్టసమయంలో అక్కినేని అఖిల్ సరసన నటించిన 'లెనిన్' సినిమా భాగ్యశ్రీకి ఒక పెద్ద ఊరటనిచ్చింది. ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో దూసుకుపోతూ సూపర్ హిట్‌గా నిలిచింది. ఈనేపథ్యంలో.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న భాగ్యశ్రీ బోర్సే.. తనపై జరిగిన ట్రోలింగ్‌పై, సినిమాల పరాజయాలపై ఎంతో ఓపెన్‌గా మాట్లాడారు. ఒక నటిగా తన పాత్రకు తాను వంద శాతం న్యాయం చేయడమే తనకు అసలైన సక్సెస్ అని భాగ్యశ్రీ స్పష్టం చేశారు. కానీ, బయటి ప్రపంచానికి కేవలం బాక్సాఫీస్ కలెక్షన్లు మాత్రమే సక్సెస్‌లా కనిపిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఎవరైనా తన నటన బాలేదని లేదా ఒక సీన్ సరిగ్గా చేయలేదని విమర్శిస్తే.. నటిగా తాను ఫెయిల్ అయినట్లు ఒప్పుకుంటానని చెప్పారు. కానీ, సినిమా వసూళ్లు సరిగ్గా రాలేదనే కారణంతో, అది హీరోయిన్ ఫెయిల్యూర్ అనడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని ఆమె హితవు పలికారు.సినిమా ఫ్లాప్ అయితే కేవలం హీరోయిన్లనే బ్లేమ్ చేసే ధోరణిని ఆమె తప్పుపట్టారు. వరుసగా రెండు మూడు ఫ్లాపులు రాగానే ఐరన్ లెగ్ అని, అన్‌లక్కీ అని నిందిస్తారని, తాను కూడా గతంలో అలాంటి మాటలు చాలా విన్నానని గుర్తుచేసుకున్నారు.

రావ్ బహద్దూర్ అందరూ

# చూడాల్సిన మూవీ

## ప్రశంసలు కురిపించిన దర్శకుడు సందీప్ వంగా



ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే విడుదలైన 'రావ్ బహదూర్' చిత్రంపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకున్నారు. సినిమాను గొప్పగా తీసిన చిత్ర బృందాన్ని అభినందించారు. మనం సినిమాను ఎందుకు అంతగా ప్రేమిస్తామో మరోసారి గుర్తుచేసే అరుదైన చిత్రాల్లో 'రావు బహదూర్' ఒకటి. సినిమా ప్రేమికుడికి నాదొక చిన్న విన్నపం.. మీ జీవితంలోని మూడు గంటల సమయాన్ని 'రావ్ బహదూర్'కు ఇవ్వండి. కచ్చితంగా మీకు నచ్చుతుంది. అన్ని ప్రశంసలు అందుకునేందుకు దీనికి పూర్తి అర్హత ఉంది. వెంకటేశ్ మహా తక్కువ బ్జడెట్‌లో అద్భుతంగా రూపొందించారు. ఎంతో ధైర్యం, తనపై తనకు బలమైన నమ్మకం ఉన్న వాళ్లు మాత్రమే ఇలా తెరకెక్కించగలరు. ఇక సత్యదేవ్ తన నటనతో అదరగొట్టారు. ఇందులో ఎలాంటి అనవసరమైన హడావుడి లేదు, షార్ట్‌కట్‌లు లేవు. కేవలం స్వచ్ఛమైన కథ మాత్రమే కనిపిస్తుంది' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇలాంటి సినిమాలను కచ్చితంగా సెలబ్రేట్ చేసుకోవాలని అన్నారు.

# తండ్రి విజయ్ కోసం సంజయ్ త్యాగం

జననాయగన్ కోసం సిగ్మా మూవీ వాయిదా విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ 'సిగ్మా'తో దర్శకుడిగా పరిచయం అవుతు



న్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ సినిమా కోసం సంజయ్ తన సినిమాను వాయి దా వేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జన నాయగన్' జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏడు నెలల నిరీక్షణ అనంతరం వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. దీనికి లైన్ క్లియర్ చేయడం కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకుంటు న్నారని సమాచారం. సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందిన 'సిగ్మా' చిత్రాన్ని జులై 31న విడుదల చేయాలని మొదట భావించారు. 'జన నాయగన్' జులై చివరి వారంలో వస్తుండటంతో.. ఈ సినిమా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు సమాచారం.




# తుంబాడ్-2 లో ఆలియా భట్

భారతీయ చలనచిత్ర రంగంలో అద్భుతమైన విజువల్స్, అద్భుతమైన కథాంశంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిన హారర్ థ్రిల్లర్ చిత్రం 'తుంబాడ్'. ఈ సినిమా సీక్వెల్ 'తుంబాడ్ 2' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి చిత్ర పరిశ్రమలో ఒక భారీ సంచలన అప్‌డేట్ వెలువడింది. బాలీవుడ్ స్టార్ నటి ఆలియా భట్ అధికారికంగా 'తుంబాడ్ 2' చిత్రబృందంలో చేరింది. ఈ విషయాన్ని సినిమా హీరో మరియు నిర్మాత సోహుమ్ షా సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడిస్తూ ఆలియాకు ఘన స్వాగతం పలికారు. ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది.. 'తుంబాడ్ 2' లోకి స్వాగతం ఆలియా భట్. ప్రళయం రాబోతోంది' అంటూ సోహుమ్ షా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆలియాతో దిగిన ఫోటోలను పంచుకున్నారు. ఈ సినిమాలో భాగం కావడంపై ఆలియా భట్ సైతం హర్షం వ్యక్తం చేసింది. తాను మొదటిసారి 'తుంబాడ్' చూసినప్పటి నుంచి ఆ చిత్రం తన మనసులోనే ఉండిపోయిందని, ఇంతటి ప్రత్యేకమైన ప్రపంచంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొంది. సోహుమ్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి అద్భుతమైన నటులతో కలిసి పనిచేయడానికి తాను ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఇక 'తుంబాడ్ 2' లో ఆలియా భట్ పాత్ర కేవలం అతిథి పాత్రగా కాకుండా కథను మలుపు తిప్పే కీలకమైన రోల్‌గా ఉండబోతోంది. దాదాపు రూ.100 కోట్ల భారీ బ్జడెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



క్రేజీ చాన్స్

రజనీతో రుక్మిణి వసంత్

# స్టెప్..

## వైరల్‌గా మారిన పోస్ట్

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త ప్రతిష్టాత్మక చిత్రం 'ధర్మన్: ది డెడ్లీ డాక్టర్'. ఉలగనాయగన్ కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థలో రాబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను టాలెంటెడ్ డైరెక్టర్ అశ్వథ్ మారిముత్తు తెరకెక్కిస్తున్నారు.

రజినీకాంత్ కెరీర్‌లో 173వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రంపై అటు కోలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేసింది. పోస్టర్‌లో రజినీకాంత్ చేతిలో సర్జికల్ బ్లేడ్ పట్టుకుని, రక్తంతో తడిసిన చేతులతో ఒక పవర్‌ఫుల్ డాక్టర్ పాత్రలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ లుక్ చూశాక సినిమా సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతోందని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ఈ సినిమాలో రాశీఖన్నా, యోగిబాబు, సీనియర్ నటి సిమ్రాన్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలో.. తాజాగా 'ధర్మన్' సినిమా నుండి ఒక ఇంట్రెస్టింగ్ వార్త బయటకు వచ్చింది. కన్నడ ఇండస్ట్రీలో 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసి, ప్రస్తుతం తమిళ్, తెలుగు భాషల్లో బిజీగా మారిన క్రేజీ బ్యూటీ రుక్మిణి వసంత్ ఈ సినిమాలో ఒక కీలకమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథను మలుపు తిప్పే ఒక ప్రాధాన్యత ఉన్న పాత్ర కోసం దర్శకుడు అశ్వథ్ ఆమెను సంప్రదించారని, దానికి ఆమె కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. రుక్మిణి వసంత్ తన క్యూట్ లుక్స్‌తో, అద్భుతమైన నటనతో సౌత్ ఇండియాలోనే మంచి క్రేజ్ సంపాదిం చుకుంది. ఇప్పుడు ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన నటించే అవకాశం దక్కించుకుందనే వార్త తెలియడంతో ఆమె అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737